శ్రుతి కీర్తి

విద్యుత్తు ఉంటేనే ప్రగతి లేకుంటే.. మనుగడ గగనం..
పరిశ్రమల ఏర్పాటుకు అనుగుణంగా విద్యుత్తు ఉత్పత్తి లేకపోవడంతో.. ఇబ్బందులు ఎదురవుతున్నాయి... ఇక 'కోతల'తో అవసరాలు తప్పడంలేదు. దీనికి ప్రత్యామ్నాయంగా కొందరు సౌర, బయోగ్యాస్‌లను వినియోగిస్తున్నారు. ఇవేవీ కాకుండా కోళ్ల ఎరువుతో విద్యుత్తు ఉత్పత్తికి శ్రీకారం చుడుతున్నారు. దీనిని రాష్ట్రంలోనే మొదటిసారిగా గ్రామీణ ప్రాంతంలో ఓ యువతి ఏర్పాటు చేశారు. దీనిపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

- కోళ్ల ఎరువుతో విద్యుత్తు
- రాష్ట్రంలోనే మొదటి ప్లాంటు
- రైతులకు ప్రయోజనం

న్యూస్‌టుడే, చేగుంట

ప్రస్తుత పరిస్థితిలో విద్యుత్తు అవసరం ఎంతో ఉంది. రోజురోజుకు ఈ సమస్యతో ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రైతులు, వ్యాపారస్థులు, ప్రజలు, పౌల్ట్రీ రైతులు విద్యుత్తు కొరతతో నష్టాలను చవి చూస్తున్నారు. దీంతో వీరి కోసం బయోగ్యాస్‌తో విద్యుత్తును ఉత్పత్తి చేసే ప్లాంటును చేగుంట మండలం పెద్దశివనూరులో ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌కు చెందిన ఇండియన్‌ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) ఆధ్వర్యంలో ఇక్కడ ఓ యువతి ఈ ప్లాంటును ఏర్పాటు చేశారు. ఐఐసీకోసం ఆమె నాన్న సహకరించారు. వారే హైదరాబాద్‌కు చెందిన శ్రుతి అహాశాజా. ఆమె తండ్రి డీకే అహాశాజా.

గ్యాస్ తయారీకి కోళ్ల ఎరువు

కోళ్ల ఎరువుతో..

పశువుల ఎరువుతో గ్యాస్‌ను తయారు చేస్తారని తెలిసిందే. అయితే ఇక్కడ కోళ్ల ఎరువుతో తయారైన బయోగ్యాస్‌తో విద్యుత్తు ఉత్పత్తి చేసేందుకు శ్రుతి ముందుకు వచ్చారు. ప్లాంటును ఏర్పాటు చేయాలని నిర్ణయించి పని, విదేశాల్లో చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై ఆమె పరిజ్ఞానం పెంచుకున్నారు. ఐఐసీటీ హైదరాబాద్ తార్నాకలో ఉన్న ఐఐసీటీని సంప్రదించారు. వారు కూడా పూర్తిగా సాంకేతిక పరిజ్ఞానం అందిస్తామని ముందుకు రావడంతో సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఏజీరావు ఆధ్వర్యంలో దీనిని ఏర్పాటు చేశారు. కోళ్ల ఫారాల ఎదురును విద్యుత్తు ఉత్పత్తి చేసే వారికి విక్రయిస్తే ఆయనకూడా ఆదాయం ఉంటుంది. దీంతో రోజుకు 130 యూనిట్లు ఉత్పత్తి చేసేందుకు అవకాశం ఉంటుంది.

కోళ్ల ఫారాలకు ఎంతో ఉపయోగం: కోళ్ల ఫారాలకు విద్యుత్తు బిల్లులు ఎక్కువగా వస్తున్న నేపథ్యంలో బయోగ్యాస్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్‌నుఏర్పాటు చేశారు. ఇందులో అవసరం ఉన్నంత విద్యుత్తుతో పాటు బయోగ్యాస్‌ను కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుంది. కోళ్ల ఎరువును విక్రయించకుండా, వారే విద్యుత్తు ఉత్పత్తి చేసుకుంటే లాభం ఉంటుంది.

ప్రయోగాత్మకంగా చేపట్టాం

– శ్రుతి అహాశాజా, డైరెక్టర్

ప్లాంట్‌ను ప్రయోగాత్మకంగా చేపట్టాం. ప్రస్తుతం కోళ్లపరిశ్రమలో విద్యుత్తు అవసరాలు ఎక్కువగా ఉండటం వల్ల దీనిని ఇక్కడ ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. అవసరం ఉన్న రైతులతో ప్లాంట్ పెట్టించేందుకు చర్చలు తీసుకుంటున్నాం.

దని ఐఐసీటీ శాస్త్రవేత్త ఏజీ రావు అన్నారు.

ఖర్చు కూడా ఎక్కువే: ప్రస్తుతం పెద్దశివనూర్‌లో ఏర్పాటు చేసిన ఒక ఉన్న సామర్థ్యం ఉన్న ప్లాంట్ తయారీకి రూ.35 లక్షలు వెచ్చించారు. ఇందులో 100 క్యూబిక్ మీటర్లలో బయోగ్యాస్ ఉత్పత్తి అవుతోంది. దీంతో 130 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసేందుకు అవకాశం ఉంది. ప్రస్తుతం దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

గ్యాస్ తయారీ: ఈ ఎరువులోకి ఆర్క్ మీటర్ ఉంటుంది. ఈ ఎరువును రియాక్టర్‌లో వేయడం వల్ల అది గ్యాస్‌గా మారి బేలూన్‌లో నిండి అక్కడి నుంచి జనరేటర్‌లోకి వెళ్తుంది. దాని నుంచి విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. అవసరం మేరకు విద్యుత్తుగా, గ్యాస్‌గా దీనిని ఉపయోగించుకునే వీలుంటుంది.

సేంద్రియ ఎరువు: గ్యాస్ తయారు చేసిన అనంతరం దాని నుంచి వచ్చే వ్యర్థాలతో సేంద్రియ ఎరువును కూడా తయారు చేస్తున్నారు. ఒక టన్ను ఎరువుతో బయోగ్యాస్, విద్యుత్తుతోపాటు 150 కిలోల సేంద్రియ ఎరువు కూడా తయారు చేసుకోవచ్చని వీలుంది.

తల ఎత్తుకునేలా..!

రాజుగౌడ్

వీరు రైతు నేస్తాలు.. అరుగాలం కష్టించే అన్నదాతలు. రెక్కల కష్టాన్నే నమ్ముకున్న వారు. వ్యవసాయం'తో మనుగడ సాగించే కర్షకులు. పుడమితల్లి పుత్రులు. పది మందికీ అన్నం పెట్టే ఆపద్బాంధవులు. అహర్నిశలు శ్రమించే మాధారులు. వ్యవసాయమే జీవనాధారంగా బతుకు యాత్ర సాగిస్తున్నవారెందరో. వారి బిడ్డలు కష్టపడి చదివి సమాజంలో తల్లిదండ్రులకు గౌరవం దక్కేలా ప్రయోజకులయ్యారు. తల్లిదండ్రులు పడిన కన్నీటి 'సాగు' కష్టాలు కళ్లారా చూసి పట్టుదలతో ఉన్నత చదువుతో వైద్య విద్యలో పట్టా అందుకుని డాక్టర్లయ్యారు. కన్నవారి కలల్ని నిజం చేసి స్ఫూర్తిగా నిలుస్తున్న వీరిపై కథనం.

న్యూస్‌టుడే, వ్యవసాయ

- రైతు బిడ్డలు.. అయ్యారు వైద్యులు
- కష్టపడి వైద్య వృత్తిని చేపట్టిన యువకులు

కూరగాయలు అమ్మి...

రాము

హాయ్. నావేరు రాము ఊరు కానాల. ఎంబీబీఎస్ డీఏ అనస్థీషియాలజి (మత్తు) పట్టా పొందటానికి కష్ట పడ్డా. కుటుంబంలో అమ్మనాన్న, అన్న, నేను. మాది పేద కుటుంబం. కొంత భూమి ఉన్నా నీటి వసతి లేక పంటలు పండేవి కావు. అమ్మా నాన్నలిద్దరూ సంతల్లో కూరగాయలు అమ్మేవారు. నేను 1-5 వరకు గ్రామంలోని ప్రభుత్వ బడిలో, 6-10 వరకు నవోదయలో చదివా. పదిలో ఎక్కువ మార్కులు రావడంతో కాకతీపల్లిలోని ప్రైవేటు కళాశాలలో ఉచిత సీటు లభించింది. 2003లో ఎంసెట్ పరీక్ష రాయగా మెడిసిన్‌లో 12 వేల ర్యాంకు వచ్చింది. ఎంబీబీఎస్ చేయాలనే పట్టుదలతో రెండో సారి పరీక్ష రాయగా మెడిసిన్‌లో 325 ర్యాంకు వచ్చింది. ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేవు. నా చదువు కోసం అమ్మనాన్న, అన్న చాలా కష్టపడ్డారు. నేను కూడా అమ్మతో కలిసి సంతలో కూరుని కూరగాయలు అమ్మా. కోరి ఉస్మానియా వైద్య కళాశాలలో 2008-08లో కోర్సు పూర్తిచేసి. ఏడాది పాటు ఉస్మానియా ఆస్పత్రిలో శిక్షణ పొందా. 2010 నుంచి 2012 మధ్య పీజీ పూర్తి చేశా. ఏడాది పాటు జహీరాబాద్ ఏరియా ఆస్పత్రిలో సేవ లందించా. నా భార్య కూడ వైద్యురాలే.

గేదెలు కాశా.. పాలు పితికా..

'నా చిన్నప్పుడు ఊళ్లో గేదెలు కాశా. పాలు పితికా. పాలంతో నాగలి దున్నా. అప్పటి రోజులు గుర్తుకు వస్తే ఆశ్చర్యమేస్తుంది. కష్టపడి చదివి డాక్టర్‌నయ్యా' అని మల్యాపూర్ నివాసి కట్టకింది రాజుగౌడ్ మాటలు. మాది పూర్తిగా వ్యవసాయ కుటుంబం. అమ్మ నర్సమ్మ, నాన్న మొగులయ్యగౌడ్, ఇద్దరు అన్నలు, ఇద్దరు అక్కలు. నేను చిన్నోణ్ణి. పాడి పశువులు పోషణ ఉండేవి. అన్నలు పాల వ్యాపారం చేసేవారు. నేను రాత్రి పూట ఇతరుల పశువుల పాలు పితికేవాడ్ని. గేదెలు కాస్తూ బడికి వెళ్లా. తుర్కుంజాంహాన్‌పూర్ ఉన్నత పాఠశాలలో ఏడు, లింగంపల్లి ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలో పది వరకు చదివా. ఇంటర్ ఒంగోలులో చేశా. 1999లో ఎంసెట్ పరీక్ష రాయగా 1200వ ర్యాంకు వచ్చింది. ఎంబీబీఎస్ పూర్తి చేశా. 2007లో డాక్టర్‌గా ఉద్యోగ రావడంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా మొదటి పోస్టింగ్ సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో చేశా. అక్కడ రక్తనిధి ఇన్‌చార్జిగా వ్యవహరించిన సమయంలో ఆపది ముఖ్యమంత్రి వైఎస్ నుంచి ఉత్తమ అవార్డు అందుకున్నా. ప్రస్తుతం ఉస్మానియా ఆస్పత్రిలో సర్జన్‌గా పని చేస్తున్నా. డాక్టర్‌గా విధులు నిర్వర్తిస్తూనే 2010 నుంచి ఉస్మానియా మెడికల్ కాలేజీలో మూడేళ్ల పీజీ కోర్సు చేస్తున్నా. నా భార్య బీవీఎంఎస్ చేస్తోంది.

పల్లెల్లో రైతుల కష్టాలు తెలుసుకుంటూ..



శోభయాత్రలో విద్యార్థులతో..

జై జవాన్.. జై కిసాన్

యుద్ధ వీరుడు.. సృజన శీలుడు

పల్లె సేవలో విశ్రాంత బ్రిగేడియర్

న్యూస్‌టుడే, వెల్గొండ రూరల్

యుద్ధభూమిలో సిద్ధహస్తుడాయన. భారత సైన్యంలో బహుళ ఆయుధాల తరలింపు వాహనాన్ని రూపొందించారు. బ్రిగేడియర్‌గా పదవీ విరమణ పొందిన అనంతరం జీడీఎల్ సంచాలకుడిగానూ పనిచేశారు. రైతుల మేలుకోసం తాపత్రయపడుతూ.. ఎంతోమంది సృజనశీలురకు అండగా నిలుస్తున్న పోగుల గణేశం ప్రస్థానంపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

పల్లెల్లో రైతుల కష్టాలు తెలుసుకుంటూ..

శోభయాత్రలో విద్యార్థులతో..

సాగును లాభసాటిగా మార్చాలనే: గణేశం

వ్యవసాయం రానురాను భారంగా మారుతోంది. పెట్టుబడులు తగ్గించి సాగును లాభసాటిగా మార్చేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉంది. అందుకు నావంతుగా కృషిచేస్తున్నా. అందులో భాగంగానే ఎనిమిదేళ్ల కిందట హనీబీ-ఏపీ స్థాపించాం. పల్లె సృజనకు పాటుపడుతున్నాం. ప్రతి రెండు నెలలకోసారి శోభాయాత్ర చేస్తూ పల్లెల జీవనచిత్రాన్ని తెలుసుకుంటున్నాం. ఈ యేడాది శ్రీకాకుళం, చిత్తూరు జిల్లాల్లో పర్యటించాం. వచ్చే డిసెంబరులో అనంతపురం, మెదక్, నల్గొండ జిల్లాలలో చేపట్టనున్నాం. ఈ సందర్భంగా నూతన ఆవిష్కరణలు గుర్తిస్తాం. వారిని ప్రోత్సహిస్తాం.

పల్లెలో రైతుల కష్టాలు తెలుసుకుంటూ..

శోభయాత్రలో విద్యార్థులతో..

రుద్రాడ్డి మండలం భూపల్లికి చెందిన సాధారణ పురోహిత కుటుంబానికి చెందిన పోగుల గణేశం.. 1971లో భారత సైన్యంలో చేరారు. జెహ్రాహూన్, కాశ్మీర్, పుణె, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, హైదరాబాద్, కేల్‌కతా, ఢిల్లీ, అరుణాచల్‌ప్రదేశ్‌తో తదితర ప్రాంతాల్లో సైనికాధికారిగా 35 ఏళ్లపాటు పనిచేశారు. 2005లో ఆర్మీ బ్రిగేడియర్‌గా పదవీ విరమణ పొందారు. సైనికాధికారిగా ఉన్న కాలంలో యుద్ధభూమిలో బహుళ పాత్రల ఆయుధాల తరలింపునకు 'వింధ్' అనే వాహనాన్ని రూపొందించారు. అందుకు గుర్తింపుగా 2005లో రాష్ట్రపతి విశిష్ట సేవాపతకాన్ని అందుకున్నారు. అపనాతన సాంకేతిక పరిజ్ఞానానికి అనువుగా సైనికులకు తర్ఫీదు ఇచ్చారు. రచ్య, పోలెండ్, చెకోస్లోవేకియా తదితర దేశాల్లో శిక్షణ పొంది యుద్ధ ట్యాంకులను రూపొందించారు.

ఆలోచనలకు విరమణ లేదు..

బ్రిగేడియర్‌గా పదవీ విరమణ అనంతరం భారత డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) డైరెక్టర్‌గా మూడేళ్లపాటు కొనసాగారు. సేషన్‌ల్ ఇన్‌స్టిట్యూషన్ ఫౌండేషన్‌లో తెలుగువారు స్థానం సంపాదించలేదనే అందోళనతో కొత్త అవతారమెత్తారు. పల్లెల్లో సృజనశీలురను అన్వేషించమే తన పనిగా మార్చుకున్నారు. అందుకు 2006లోనే 'హనీబీ-ఏపీ' నెట్‌వర్క్‌ను ప్రారంభించారు. ఈ నెట్‌వర్క్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. కను మరుగైపోతున్న గ్రామీణ జీవన విధానం, అంతరించిపోతున్న సహజ వనరుల సంరక్షణ, నానాటికీ భారమై కుటుంబపడుతున్న వ్యవసాయరంగానూ కాపాడాలని పూనుకున్నారు. 'పల్లె సృజన' పేరుతో పుస్తకాన్ని రూపొందించి.. రైతులకు పలు సూచనలందిస్తున్నారు. విత్తన సేకరణ, ఆధునిక సాగు, కుల వృత్తులు వారి జీవన విధానం, పల్లెల్లో సహజంగా లభ్యమయ్యే ఔషధ మొక్కలు, వాటితో నయమయ్యే వ్యాధులు తదితర విషయాలను పొందుపరిచి పుస్తకాన్ని రూపొందించారు.



పల్లె సృజన ముఖచిత్రం

సృజనాన్వేషణ..

హనీబీ-ఏపీ నెట్‌వర్క్ ప్రారంభించి సృజన శీలుర అన్వేషణ ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువు లేకపోయినా.. మేధాశక్తితో గొప్ప ఆవిష్కరణలు చేసే యువతీ, యువకులను గుర్తించి ప్రోత్సహిస్తున్నారు. కొత్త ఆవిష్కరణకర్తలను వెదకడంతో పాటు పల్లెల సంస్కృతి, సంప్రదాయాలు, జీవనవిధానం తెలుసుకునేందుకు శోధయాత్ర ప్రారంభించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఈ యాత్ర సాగిస్తున్నారు. ప్రముఖ కళాశాలల్లో చదివే విద్యార్థులు, సాంకేతిక నిపుణులు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులలో కలిసి ప్రతి రెండు నెలలకోసారి యాత్రలు చేస్తున్నారు. వివిధ రంగాలకు చెందిన 200లకు పైగా వలంటీర్లతో హనీబీ నిర్వహిస్తున్నారు. పోంచపల్లి చీర నేసేందుకు యంత్ర రూపకల్పన, సౌరవిద్యుత్తుతో నడిచే పిచికారీ, స్వయంచాలక కలుపు యంత్రాలు తదితర పరికరాలు గణేశం ప్రోత్సాహంతో ఆవిష్కరించినవే. విశ్రాంత సమయంలోనూ పల్లె శ్రేయస్సు. దేశభవిష్యత్తుకు ఆలోచిస్తూ అందుకు కృషిచేస్తున్న ఆయన పలువురికి స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తున్నారు. దేశంలోనే గొప్పవ్యక్తిగా పేరొందిన పోగుల గణేశం మెతుకుసీమ వాసి కావడం జిల్లా వాసుల అదృష్టంగా చెప్పవచ్చు.

చెరకు గడలను
చకచకా నమిలేసే వారిని
చూశాం... శీతలపానీయాల సీసా
మూతలను పళ్లతోనే ఊడబెరికే వారి గురించి
విన్నాం... అయితే రాళ్లను కటకటలాడించేవారున్నారని చెబితే...
నవ్వేవారేగాని... నమ్మేవారుండరు. అయితే ఆ వృద్ధుడిని చూస్తే
మాత్రం మీ అభిప్రాయం మార్చుకోవాల్సిందే సుమా! అయనే
దుబ్బాక మండలం రఘోత్తంపల్లికి చెందిన సత్తిరెడ్డి

ఆయన నోట.. రాళ్లు పటపటా

పళ్లు యమస్ట్రాంగ్ గురూ!

న్యూస్‌టుడే, చేగుంట, దుబ్బాక

ఎంతకంటే ఆయన గులకరాళ్లను నోట్లో వేసుకుని బకానీలువమిలినట్టు నమిలేస్తారు. నమ్మశక్యంగా లేకున్నా నిజంగా ఇదినిజం. అలాగని ఇదేదో మాయాజాలం అనుకుంటున్నారేమో.. కానే కాదు.ఆయన రాళ్లను కొరకడం చూస్తే ఆశ్చర్యం కలగకమానదు. ఏవైనాగట్టి వస్తువును కొరకాలంటేనే ఎంతో కష్టంగా ఉంటుంది. పళ్లవిరిగిపోతాయేమోనని భయపడుతుంటాం. భోజనం చేస్తున్నప్పుడు ముద్దలో చిన్నరాయి వస్తే ప్రాణం జలవరిస్తుంది. అలాంటిది సత్తిరెడ్డికిలాంటివి లెక్కకాదు. దాదాపు ఏడాది నుంచి గులకరాళ్లను నమిలడం మొదలుపెట్టారు. ఇతనికి ఓ వ్యక్తి కొన్ని మూలికలు ఇచ్చి నమలమనిఆ తర్వాత రాళ్ల కొరికినా ఎలాంటి ఇబ్బంది ఉండదని చెప్పాడని, ఇవ్ అప్పటినుంచి ప్రతి రోజు ఇదే వ్యాపకం అయిందన్నారు. పళ్ల గట్టితనానికి నిత్యం మూలికలను వాడడంతో, ఎలాంటి ఇబ్బంది కలగకుండానే ఆయన చెబుతున్నారు. మొదట్లో ఇబ్బంది గా ఉన్నా, తర్వాత దానిని అలవాటుగా మలచుకున్నారు. చిరుతిళ్లకు తెచ్చినట్టుగా గులకరాళ్లను కేరింత ఇంట్లో నిలువ చేశారు. అప్పుడప్పుడు వాటిని కటకటలా దిస్తుంటారు. మొదట్లో కుటుంబ సభ్యులు అభ్యంతరం తెలిపినా, పళ్ల గట్టితనం చూసి సంబరపడుతున్నారు.

చమత్కారింపు.. ఉల్లాపల్లాతో ఊరింపు

భాషతో బహు విన్యాసాలు



న్యూస్‌టుడే, పుల్కల్, జోగిపేట టౌన్

ఓంగి అంగాచిదతో వెంగిగలెంగేను నంగాయన (మీ ఆవిదతో వేగలేను నాయన.. అని దీని అర్థం)

వాక్య నిర్మాణం ఇలా: ఉదాఃరాజు పదాన్ని తీసుకొంటే రంగాజు అవుతుంది. మొదటి అక్షరం ర.. రంగా అవుతుంది. ఎలా అంటే ర+ఆ=రా అయితే ర పక్కన 'ం' చేర్చి 'గ' కు రాలో ఉన్న దీర్ఘాన్ని అతపరుస్తారు. రెండో అక్షరం 'జు'ను యదాతథంగా చేర్చి రంగాజు అని పిలుస్తారు. అవే కీర్తి అనే పేరును తీసుకొంటే కింగీర్తి అవుతుంది.

అందోల మండలం జోగిపేటలోని ఓ కుటుంబం. అందులో తండ్రిమాతురు ఇంటికి కొత్తవారు వచ్చినా.. తాము మాట్లాడుకునే మాటలు వారికి తెలియకుండా ఉండేందుకు ఇలా 'గ' భాషతో మాట్లాడుకుంటారు. ఇది చూసిన వారికి ఆశ్చర్యంతో పాటు గమ్మత్తుగా అన్పిస్తుంది. మరేదో భాషలో మాట్లాడుతున్నారు అనుకుంటారు. పదాలకు మధ్యన 'గ' అక్షరాలను చేర్చుతూ అలవోకగా మాట్లాడేస్తారు. జోగిపేటకు చెందిన ఓంప్రకాష్, ఆయన కుమార్తె సాహితీ.. గడగడా మాట్లాడేస్తారు. టీటిక్ చదువుతున్న సాహితీ, దస్తుల వ్యాపారం చేస్తున్న ఓంప్రకాష్ ఇంట్లో ఉన్నా.. బయట ఉన్నా.. ఆలాగే మాట్లాడుకుంటారు. మరాణంలోను కొనుగోలు దారులకు తెలియకుండా ధరలపై.. గ భాషతోనే ప్రస్తావించుకుంటారు.

ఉక్కిరి బిక్కిరి..

గ భాష మాట్లాడే సాహితీకి మరో చక్కని పరిజ్ఞానం ఉందండోయ్. ఎంతపెద్ద వాక్యం ఇచ్చినా దానిని క్షణంలో ఉల్లాపల్లా రాసేస్తుంది. పలికేస్తుంది. దానికి ఒక కారణం ఉంది. అత్యవసర వాహనం అంబులెన్స్‌పై ఆంగ్లంలో అక్షరాలు ఉల్లాగా రాసి ఉంటాయి. దానిని అద్దంలో చూస్తే సరిగ్గా కన్పిస్తాయి. దానిని చూసిన సాహితీ తానెందుకు ప్రయత్నం చేయకూడదని భావించింది. ముందుగా ఆంగ్లంలో ప్రయత్నించింది. తండ్రి ప్రోత్సాహంతో అందులో సఫలం కావడంతో హింది, తెలుగులలోనూ ఉల్లా రాయడంలో ప్రావీణ్యం సంపాదించింది. ప్రస్తుతం మూడు భాషలలో ఎంత పెద్ద పదం, వాక్యం ఇచ్చినా క్షణాల్లో ఉల్లాగా రాసి ఆశ్చర్యంలో ముంచెత్తుతుంది. ఇదండీ ఆమె భాషా చాతుర్యం.

తల్లిదండ్రులతో సాహితి..

ముద్ద ముద్దు చేసింది..!

సూర్యోదయం వేళ మంచు బిందువులు ముత్యాల్లా మెరుస్తాయి. తూనీగ అందమైన రెక్కల్ని ఆవిష్కరిస్తుంది. సాలీడు అద్భుత కళాభాండాన్ని సృష్టిస్తుంది. మనిషి శ్రమను మైమరిపిస్తాయి.

చిత్రాలు: ఈనాడు, సంగారెడ్డి